క్లుప్తంగా

వేంకటేశ్వరాలయంలో పుష్పాలంకరణ



చిల్పూరు: స్థానిక చిల్పూరు గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన దాతలు ఆలయంతో పాటు స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేయించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న బూర్గుల నాగేశ్వర్‌రావు–పద్మ, రాజేష్‌కుమార్, రమ్యలక్ష్మి, శివసాయికుమార్, మండల కేంద్రానికి చెందిన లక్ష్మీబాలాజీ ఫామ్‌ల్యాండ్‌కు చెందిన రఘువీర్, చిదురాల రఘునాథ్, పార్శి వినోద్‌కుమార్‌లు అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

‘పెదగాని’కి ఘన సన్మానం

కొడకండ్ల : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకమైన పెదగాని సోమయ్యను శుక్రవారం గోపా అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశగాని నాగరాజు సన్మానించారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన సోమయ్య మరోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని నాగరాజు కోరారు.

టీవీ బహూకరణ



బచ్చన్నపేట : మండలంలోని మన్‌సాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు ఓ ఉపాధ్యాయుడు ఎల్‌ఈడీ స్మార్ట్ టీవీని బహూకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్నెలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల గణిత ఉపాధ్యాయులు కృష్ణమోహన్ టీవీని అందించారన్నారు. విద్యార్థులకు పలు విషయాలను చెప్పడం కంటే టీవీలో బొమ్మల ద్వారా చూపిస్తే వారికి తొందరగా అర్థం అవుతుందన్నారు. పాఠశాలల్లో అన్ని వసతులను కల్పిస్తున్నామని, టీవీని బహూకరించిన ఉపాధ్యాయుడిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల తార, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సతీష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు : మండలంలోని పల్లగుట్టకు చెందిన జీడి వనమాల అనారోగ్యంతో మృతి చెందింది. పేద కుటుంబం కావడంతో చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు శుక్రవారం దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రత్నాకర్‌రెడ్డి, వేల్పుల గట్టయ్య, చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, కొంతం రవీందర్, కుంచాల సంపత్‌రాజు, జీడి ఆనందం, బొట్టు చేరాలు, దార అశోక్‌పాల్, జీడి జాన్, జీడి సంపత్, నాగరాజు, కృష్ణ, చుక్కయ్య, పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



జనగామ రూరల్ : విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 వసంతాలు అవుతున్న సందర్భంగా గో సంరక్షణ ఉద్యమాన్ని చేపట్టిందని జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంతోషి మాత ఆలయంలో గోవు సంరక్షణ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి గోవు సంరక్షణ ప్రాధాన్యతను వివరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, కుమారస్వామి, నరసయ్య, గణపతి, ఉపేందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపా’ కేసులు ఉపసంహరించాలి

దేవరుప్పుల: తెలంగాణలో ప్రజాసమస్యలు, హక్కుల సాధన కోసం పాలకవర్గాలను ప్రశ్నించే వామపక్షభావజాల,ప్రజా సంఘాల నేతలపై అక్రమంగా మోపుతున్న ఉపా కేసులను సత్వరమే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్) రెవల్యూషన్ ఇనిషియేటివ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిరతరము ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వానికి సరైన సూచనలు చేస్తూ, అభ్యుదయ భావాలతో సమాజంలో గౌరవంగా ఉన్న ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు 152 మందిపై మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతోబీఆర్‌ఎస్ ప్రభుత్వం దేశద్రోహం కేసును బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



మాదారం ప్రగతి నివేదన యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి: గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు మేలు కలిగే విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మండలంలోని కన్నాయపల్లి, గబ్బెట, కోడూర్, రామన్నగూడెం, దాసన్నగూడెం, మాదారం, సోమయ్యకుంట తండాలో ఆయన ప్రగతి నివేదన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు గుడి రాంరెడ్డి, జిట్ట బోయిన రాజు, రవీందర్, పార్వతి, నర్సింగరావు, చంద్రకళల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మె ల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. త్వరలో అర్హులకు గృహలక్ష్మి ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.కుమార్ గౌడ్, మండల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, పెండ్లి మల్లారెడ్డి, తిప్పారపు రమ్యబాబురావు, దొనికల రమాదేవి, రాజేందర్‌నాయక్, పాల్గొన్నారు.

రూ.92 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండలంలోని పడమటిగూడెంలో రూ.72 లక్షలతో గ్రామం నుంచి క్రీస్తుజ్యోతి కళాశాల వరకు మంజూరైన బీటీ రోడ్డు, రూ 20 లక్షలతో మంజూరైన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్‌రెడ్డి పద్మ, ప్రత్యేకాధికారి కనకయ్య, పంచాయతీ కార్యదర్శి సుజల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లయ్య మృతి పార్టీకీ తీరని లోటు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి



ఎల్లయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జంగా రాఘవరెడ్డి

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, గాయకుడు, ప్రస్తుత ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడ ఎల్లయ్య అకాల మరణం పార్టీకీ తీరని లోటు అని కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున చిన్నమడూరు రెవెన్యూ పరిధి రాజీవ్‌నగర్‌కు చెందిన ఎల్లయ్య(50) గుండెపోటుతో మృతి చెందగా జంగాతోపాటు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ప్రజాసంఘాల నాయకులు ఘననివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎల్లయ్య కుటుంబానికి పార్టీ పక్షాన అండదండలు ఉంటాయని, కూతురు విద్యకు అయ్యేఖర్చు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి ఎన్‌ఆర్‌ఐ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి పక్షాన తిరుపతిరెడ్డి రూ. 20 వేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల సురేష్‌బాబు, అల్లం ప్రదీప్‌రెడ్డి కలిసి రూ.7వేల ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల, కొడకండ్ల మండల పార్టీల అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, సురేష్‌నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, రాజేష్‌నాయక్, ఎంపీటీసీ జాకీర్, కాసారపు ధర్మారెడి, ఎర్రయ్య, బస్వ సోమన్న, మహేందర్, పరీదుల యాదమ్మ, తోటకూరి రమేష్, నరేష్, బీఆర్‌ఎస్ మండల నాయకులు, కాంగ్రెస్ అనుబంధ మండల ప్రతినిధులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

జనగామ రూరల్ : బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్లలోని సర్వే నంబర్ 174లోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు మాట్లాడుతూ చిన్నరాంచర్లలో సర్వే నంబర్ 174లో 8 ఎకరాల 23 గుంటల భూమిని స్టేటస్ కోఆర్డర్ పేరుతో కబ్జాదారులు ఆక్రమించుకున్న భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిలో పోరాట ఫలితంగా హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేశారని కానీ భూమిని మాత్రం స్వాధీనం చేసుకోకుండా ఉందన్నారు. బచ్చన్నపేట జెడ్పీటీసీ భర్త గిరబోయిన అంజయ్య పలుకుబడితో భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నాడని ఆర్డీఓ కోర్టులో ప్రభుత్వ భూమి అని తేల్చిందని అన్నారు. వెంటనే ప్రభుత్వ స్పందించి భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చందు, వెంకటేష్, నాగరాజు, సురేష్, గణేష్, నరసింహులు, బాలరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ అసమానతలను రూపుమాపడమే లక్ష్యం

స్టేషన్‌ఘన్‌పూర్ : సామాజిక, రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా మండలంలోని మీదికొండ, శివునిపల్లి, నమిలిగొండ, ఇప్పగూడెం గ్రామాల్లో శుక్రవారం మాదిగల చైతన్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం నినదిద్దాం, అన్యాయాన్ని ఎదురిద్దాం, పాలకుల మెడలు వంచి వర్గీకరణ లక్ష్యాన్ని సాదిద్దామన్నారు. అందుకు మాదిగలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో శ్రీనివాస్, నలిమెల నాగరాజు, గాదె శ్రీదర్, నవీన్, అశోక్, కళ్యాణ్, రామ్, వాసు, నరేష్, అఖిల్, ప్రణయ్, అనీల్, ఆదిత్యలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

నర్మెట : స్థానిక హనుమాన్ దేవాలయంలో 27వ వార్షికోత్సవాన్ని కమిటీ ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అతిపురాతన దేవాలయాన్ని గత 27 ఏళ్ల క్రితం పునరుద్ధరించి శ్రీ శివపంచాయతన శ్రీరామ చతుష్టాయతన నవగ్రహ దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. నిత్య ఉభయ సంధ్యల దూపదీప నైవేద్యాలతో పూజలు, పర్వదినాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. గణపతి పూజ, పుణ్యాహవచనం మంటపపూజ, చందన, పంచామృత, పుష్ప ఫలపత్ర పూజలతో పాటు హోమాలను నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో మహాన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బ్రాహ్మణోత్తములు పార్నంది సీతారామశర్మ, నరసింహమూర్తి, దేశపతి లలితామతి శర్మ, ప్రయాగ నాగభూషణశర్మ, రవీందర్ శర్మలు నిర్వహించిన క్రతువులలో దేవాలయ కమిటీ జంగింటి అంజయ్య, జోగిపర్తి ఉపేందర్, బిజ్జ సత్యనారాయణ, మహేశ్వరం మురళి, ఆమెడపు లక్ష్మయ్య దంపతులు, మహేశ్వరం శ్రీనివాస్, మడికొండ ఉప్పలయ్య, కొట్టె సంజీవరెడ్డి, అంజిరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, బొడ్డు సుదాకర్ తదితర రెండు వందల మంది భక్తులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లలో జైశ్రీరాం నినాదాలు



థియేటర్‌లో పూజలు చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి, ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు

జనగామ : వాల్మీకి రచించిన ఇతిహాసం రామాణం లోని కొన్ని ప్రధాన ఘట్టాల ఆధారంగా రూపొందించిన ఆదిపురుష్ సినిమా శుక్రవారం విడుదల కాగా.. థియేటర్లలో జై శ్రీరాం నినాదాలు మిన్నంటాయి. జిల్లా కేంద్రంలోని దేవి థియేటర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంపత్, ఫ్యాన్స్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో సంబురాలు జరుపుకున్నారు. సీతారామ, లక్ష్మణ్, శ్రీ ఆంజనేయస్వామి చిత్రపటాలకు పజలు చేసి, బాణ సంచా పేల్చి, కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సినిమా మొదటి రోజు ప్రభాస్ ఫ్యాన్స్ కోసం ఉదయం 6:30 గంటలకు బెనిఫిట్ స్పెషల్ షో ప్రదర్శించగా వేలాది మంది అభిమానులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా తరలివచ్చారు. కార్యక్రమంలో శ్రీకాంత్, పిట్టల సత్యం, ప్రభాస్ ఫ్యాన్స్ మురళి, వీరి, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మికుడిపై కోతుల దాడి

నర్మెట: భవన నిర్మాణ కార్మికుడిపై కోతులు దాడి చేసి గాయ పరచిన సంఘటన మండలంలోని అమ్మాపురంలో శుక్రవారం చోటు చేసుకుంది . గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ పండ్ల లక్ష్మయ్య ఉదయం ఇంటి ఎదుట కాలకృత్యాలు తీర్చుకుంటున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన కోతులు ఆయనపై దాడిచేసి గాయపరిచాయి. అప్రమత్తమైన చుట్టుపక్కల వారు కోతుల బారి నుంచి ఆయనకు రక్షణ కల్పించి ఆస్పత్రికి తరలించారు. గ్రామాల్లో మందలుగా చేరిన కోతులు పండ్లతోటలను కూరగాయల పంటలను ధ్వంసం చేయడంతోపాటు ఇళ్లలోకి చొరబడి దాడి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వాటిని అడవి ప్రాంతాలకు తరలించి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



దేవరుప్పుల : సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న రిటైర్డు హెచ్‌ఎం రమేశ్‌శర్మ



లింగాలఘణపురం: అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం చేయిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు

దేవరుప్పుల : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని రిటైర్డు హెచ్‌ఎం, స్థానిక పూజారి ఉప్పల రమేశ్‌శర్మ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రవేశాన్ని పొందిన 15 మంది విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరభ్యాసం చేయించి పలకలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో ఇంగ్లిష్, తెలుగు భాషలో నాణ్యత ప్రమాణాలతో కూడిన గురువుల విద్యాబోధనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అంబటి అంజయ్య, తోటకూరి కిష్టయ్య, ఉపాధ్యాయులు రమాదేవి, సంధ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కళ్లెం అంగన్‌వాడీ –2 కేంద్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం గర్భిణుల సీమంతాలు, బడిఈడు పిల్లకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం ఐసీడీఎస్ సేవలను గుర్తింపజేసేలా ముగ్గులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి జి.క్యాథరిన్, ప్రత్యేకాధికారి శంకరయ్య, ఉపసర్పంచ్ శివరాత్రి మల్లేశం, ఆరోగ్య కమిటీ, ఐకేపీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి



ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న సంఘం డైరెక్టర్లు

పాలకుర్తి : మండలంలోని చెన్నూరుకు చెందిన కల్లుగీత కార్మిక సహకార సంఘం ఎన్నికలు ప్రధాన పద్ధతిలో నిర్వహించాలని ఎక్సైజ్ శాఖకు డైరెక్టర్లు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం సంఘం సభ్యులు తమకు ఉన్న సమస్యలను ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. తమకు ఉన్న జోడు పదవులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సంఘం చైర్మన్‌గా, పాలకుర్తి రైతు సేవ సహకార సంఘం వైస్ చైర్మన్‌గా పదవులను చేస్తున్నాడని అన్నారు. 1964 కోఆపరేటివ్ యాక్ట్ ప్రకారం జోడు పదవులు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయనపై తగిన చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు మూల యాదయ్య, యాకయ్య, మొలుగూరి కొమురయ్య, మూల మల్లయ్య, మూల రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక దినోత్సవానికి రండి



చిల్పూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 21న స్థానిక చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక దినోత్సవానికి హాజరుకావాలంటూ శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ శివలింగయ్యకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు రవీందర్‌శర్మ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధ్యాత్మిక దినోత్సవానికి జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, డీసీపీ సీతారామ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ కృష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, ఆలయ శాశ్వత దాతలకు ఆహ్వాన పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని తోట పుల్లయ్యకు చెందిన నాలుగు ఎకరాల గడ్డివాము, పింగిళి చంద్రమౌళి, వెంకటమల్లుకు చెందిన గడ్డికట్టలు దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. బాధిత రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివునిపల్లిలో పాలకుర్తి రోడ్డుకు సమీపంలో ఉన్న వ్యవసాయ బావుల వద్ద ఓ రైతు తన వ్యవసాయ భూమిలో కొయ్య కాళ్లకు నిప్పుపెట్టాడు. అయితే గాలికి నిప్పు రవ్వలు ఎగిరి పక్కనే ఉన్న తోట పుల్లయ్యకు చెందిన గడ్డివాముపై పడ్డాయి. ఈ ప్రమాదంలో పుల్లయ్యకు చెందిన గడ్డివాము, చంద్రమౌళి, వెంకటమల్లుకు చెందిన గడ్డికట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. పక్కనే వ్యవసాయ బావుల వద్ద ఉన్న రైతులు గమనించి బకెట్లతో నీళ్లు పోసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. గాలి తీవ్రత అధికంగా ఉండటంతో రైతులు మంటలు ఆర్పే యత్నం చేసినా గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

ఘనంగా శ్రీసోమేశ్వరస్వామి మాసకల్యాణం



శ్రీసోమేశ్వర స్వామికి మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పాలకుర్తి టౌన్ : శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మాసశివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీసోమేశ్వర స్వామికి మాసకల్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన దార వాణి కుటుంబ సభ్యులు స్వామి వారి కళ్యాణం కోసం టేకు కర్రతో చేయించిన రూ. 1.16,000 విలువైన ఉత్సవ మూర్తుల సింహాసనాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కోఆప్షన్ సభ్యుడికి ఉత్తమ అవార్డు



జనగామ : స్థానిక మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు, జామియా మజీద్ అధ్యక్షుడు మసిఉర్ రెహమాన్‌కు ఉత్తమ అవార్డు అందించారు. శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వైష్ణవి గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఉత్తమ కో ఆప్షన్ అవార్డును అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మసిఉర్‌కు అందించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



శ్రీధర్ (ఫైల్)

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బుర్ర శ్రీధర్ (35) కుటుంబ కలహాలతో శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. కల్లుగీత వృత్తి ఆధారంగా జీవనం సాగిస్తున్న శ్రీధర్‌కు ఇటీవల ఆర్థిక ఇబ్బందులకు తోడు, కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య మమత, కూతురు ఉంది.

సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయొచ్చు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సత్యనారాయణ

బచ్చన్నపేట: విద్యుత్ వినియోగదారులు కరెంటు సమస్యలుంటే సంబంధిత ఫోరం అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయాలని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని విత్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పడమటికేశ్వాపూర్‌లో సబ్‌స్టేషన్ పరిధి విద్యుత్ లోకల్ కోర్టు ఏర్పాటు చేశారు. మిడిల్ పోల్స్, నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై రైతుల నుంచి 15 ఫిర్యాదులు అందాయి. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తేడాలు.. హై, లో ఓల్టేజీలను తట్టు కోవడానికి వ్యవసాయ బావుల వద్ద కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ కరెంటు బిల్లు ఏడాదికి ఒకసారి మాత్రమే చెల్లించాలని, గృహాల బిల్లులను ప్రస్తుతం నెల వారీ రికార్డులు తీస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, ఎస్ఈ వేణుమాధవ్, ఎస్ఏఓ జయరాజు, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈడీ వేణుగోపాల్, ఏఏఓ గోపాల్‌రెడ్డి, ఏఏఈ నర్సింహారెడ్డి, రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ నాగరాజు, అజయ్, సర్పంచ్ రమేష్, చల్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధుడి మృతి

జఫర్‌గఢ్ : మండలంలోని ఓబులాపూర్‌కు చెందిన వడ్లకొండ కొమురయ్య (70) బైక్ ఢీకొన్న ఘటనలో గాయపడి గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై బి.శంకర్‌నాయక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన కొమురయ్య ఈ నెల 2న ఓబులాపూర్ గ్రామశివారులో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందిన కొమురయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు కుటుంబ సభ్యులు తమ స్వగ్రామానికి తరలించారు. గురువారం రాత్రి ఇంటి వద్దనే కొమురయ్య మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం శవపంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబాన్ని సింగిల్‌విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు పరామర్శించారు.

పశుసంపదతో ఉపాధి కల్పన



లేగ దూడలను పంపిణీ చేస్తున్న అగర్వాల్

దేవరుప్పుల: పశుసంపదతో రైతులు ఉపాధి కల్పనకు పాటుపడాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. శుక్రవారం ధర్మగడ్డతండాలో శ్రీ భద్రకాళి గోశాల ఆధ్వర్యంలో పది మంది రైతులకు ఉచితంగా లేగ దూడలను పంపిణీ చేసి మాట్లాడుతూ.. పశువుల పేడతో సేంద్రియ ఎరువులు, పశువుల మూత్రంతో ఫినాయిల్ తయారీ వంటి ఉపాధి కల్పనలపై దృష్టి సారించాలని సూచించారు. సర్పంచ్ సునిత ఆంజనేయులు, రాష్ట్ర గోశాల ప్రిపరేషన్ అధ్యక్షుడు రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరవింద్, గోశాల సూపరింటెండెంట్ రోజా,రవి, భారతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దొమ్మాటి సాంబయ్య

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొలుపుల రవి మాతృమూర్తి లక్ష్మి (70) అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, బొల్లపల్లి కృష్ణ, మేకల నరేందర్, కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీంపాషా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.